నకిలీలకు నగిషీలు చెక్కుతున్న జేఎన్టీయూ అధికారులు

ప్రిన్సిపాల్ అధ్యాపకులు లేకున్నా అఫిలియేషన్ గ్యారంటీ

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిది : తెలంగాణలో ఉన్నత విద్య నియంత్రణ లేక పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుంది. మున్సిపల్, పోలీస్, విద్యాశాఖలా కీలకమైన అన్ని శాఖలుతన దగ్గర ఉంచుకొని ఏ శాఖ సమర్థవంతంగా నిర్వహించలేక పోతున్నారు. జేఎన్టీయూ హైదరాబాద్ అనుబంధంగా ఉన్న141 ఇంజినీరింగ్ కళాశాలల్లో నగానికి పైగా కళాశాలలకు ప్రిన్సిపాల్స్లేరు. 2026-27 విద్యా సంవత్సరానికి అన్ని కళాశాలలకు అఫిలియేషన్ ఇచ్చిన యూనివర్సిటీ యంత్రాంగం అరవై శాతం పైగా అధ్యాపకులు, ఏ మాత్రంల్యాబులు లేని కళాశాలకు సైతం అఫిలియేషన్ ఇచ్చి చేతులు దులుఎ ్రకున్నారు. ఏడు నెలలు జీతాలిస్తాని కళాశాలలు, కాలేజీ యాజమాన్యం హత్య కేసులోజైల్లో ఉన్న కళాశాలకుకూడా అఫిలియేషన్ ఇచ్చారు. ప్రతి కళాశాలలో సిఎస్ఈ, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులుఉన్నాయి వీటికి సరిపడా అధ్యాపకులు లేరు. కనీసం డెఫిషియెన్సీ చూపించాల్సిన వర్సవేక్షక బృందం కళాశాల యాజమాన్యాలదగ్గర డబ్బులు తీసుకుని అన్నీ సక్రమంగా ఉన్నట్లు అఫిలియేషన్ ఇచ్చారు. వందకు పైగా కళాశాలల్లోఅధ్యాపకులు లేరు. కొన్ని కళాశాలలకు డెఫిషియన్సీ చూపిస్తే ఫ్యాకల్టీ ఫ్లస్ పోర్టల్ లో అడ్రస్మైన్మెంట్ ఇచ్చి ఇంటర్వ్యూజరపక అవి యూనివర్సిటీకి పంపుతున్నారు. ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తించాలంటే కనీసం ఇద్దరు పరిశోధన విద్యార్థులు పిహెచ్డి పూర్తి చేసి ఉండాలి. కానీ ప్రిన్సిపాల్స్ చాలా మంది ఉత్తరాదిన పనికిమాలిన విశ్వవిద్యాలయాల్లో రీసర్చ్ గైడ్ గా వ్యవహరిస్తున్నట్లు దొంగ సర్టిఫికెట్ తీసుకుపనస్తున్నారు. ఉదాహరణకు 2019 లో పిహెచ్డిపూర్తి చేసిన వ్యక్తి దగ్గర 2021 లోనే ఇద్దరు పరిశోధన విద్యార్థులు పిహెచ్డి పూర్తి చేసినట్లు నకిలీ సర్టిఫికెట్ సమర్పించిన పదిహేను మందిని ప్రిన్సిపాల్ గా ర్యాటిఫై చేశారు. డబ్బులిస్తే జేఎన్టీయూ అధికారులు ఎక్కడ సంతకం పెట్టమంటేపెడతారు. సన్ సైన్, జయప్రకాష్ నేషనల్ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సల్ యూనివర్సిటీ, గోల్డెన్ స్టేట్ యూనివర్సిటీ, శిక్షణ అనుసంధాన్ యూనివర్సిటీ, జబల్పూర్ జంబనియా, జంబర్పాల్ ట్రైబ్రేవాలా జెడెటియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ గ్రజోల, లక్ష్మి ప్రొఫెషనల్ యూనివర్సిటీ, పసిఫిక్ యూనివర్సిటీ, లింగయ్య యూనివర్సిటీ, శ్రీ సాయి హెల్త్ యూనివర్సిటీ లలో పిహెచ్డి చేసిన వారిని ప్రొఫెసర్ గా రాటిఫై చేసి ముప్పై సంవత్సరాలు అనుభవం ఉన్న ఎంసీఏ, ఎంటెక్, పిహెచ్డి గవర్నమెంట్ యూనివర్సిటీ లో చేసినవారికిచుక్కలు చూపిస్తున్నారు. చాలా కళాశాలల్లో ప్రిన్సిపాల్ ప్రొఫైల్ చూస్తే భారతరత్న తప్ప అన్ని అవార్డులు ఇచ్చినట్టుఉంటుంది. సాధారణంగా విశ్వవిద్యాలయ అధికారులు అటాన మస్ కళాశాలకు బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగుకు వెళ్తుంటారు. మీటింగ్ తరువాత ఐదు వేలు లేకపోతే పదివేలు ముడుతుంటుంది. కానీ ఈ మధ్య కాలంలో ఒక కళాశాలలో జరిగిన బోర్డు అఫ్ స్టడీస్ మీటింగంకు ఏకంగా లక్ష రూపాయలు ఇచ్చారు. ఇక రాటిఫికేషన్ కు వచ్చిన వ్యక్తులకు గరిష్ఠంగా పది వేలు ఇస్తారు కానీ ఎందుకు వనికిరాని డిగ్రీలు చదివిన ఈ వ్యక్తులను రాటిఫై చేయడానికి లక్షల్లో చేతులు తడపాల్సిందే. మరి ఇలాంటి కళాశాలలకు వెళ్లిన ప్రతి విశ్వవిద్యాలయ అధికారి పట్టి చేతులతో వచ్చినట్లు చరిత్రలో లేదు. నవ్వి పోదురు కాక నాకేటి సిగ్గు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఒకడు యూజీసీ కి సంబంధం లేని విశ్వవిద్యాలయంలో డిగ్రీ చేసిన, ఇంకొకరు అసలు బి.టెక్ చదవలేదు. ఇంకొకరు ఎందుకు వనికిరాని గుర్తింపులేని సిఎంజే విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా పొందారు. ఇంకొక మేదం ఏకంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంతకం మరియు ఉపకులపతి నాగేశ్వరరావు సంతకం ఫోర్జరీ చేసి ఏకంగా అర్హంగా దొరికారు. సదరు మేడమ్ గారు పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ గారు వద్దని వారించినా వినక అడ్డంగా పులి నోట్లో తల దూర్చారు. జేఎన్టీయూ పరీక్షలవిభాగంలో గత ముప్పై సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే ఉంటారు. కీలకమైన విభాగాలలో మూల్యాంకనం, ప్రశ్న పత్రాలు టాబులేషన్ డీటీపీ పనులు వీరితో చేయిస్తుంటారు, ఇక భద్రత ఎక్కడ ఉంటుంది ? జేఎన్టీయూ అనుబంధంగా ఉన్న కాన్స్టిట్యూట్ కళాశాలల్లో అధ్యాపకులు లేక టెంపరరీ వేకెన్సీ ఉద్యోగాలకుఅభ్యర్థులు కరువయ్యారు. ఇలా ఉంటే మరి కొద్ది రోజుల్లో విశ్వవిద్యాలయాలు మూసుకొని పోవాల్సిందే.

టీడీపీ 37వ డివిజన్ అధ్యక్షుడి తొలగింపు తాత్కాలిక వాయిదా

SIR కార్యక్రమం అనంతరం కోటంరెడ్డి తుది నిర్ణయం

నెల్లూరు ప్రజాపాలన :ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న SIR కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోటంరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రూరల్ పరిధిలోని కొన్ని డివిజన్లలో SiR ఎన్యూమరేషన్ పత్రాలు కనీసం సగం కూడా ఇవ్వకపోవడంతో వాలిని నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా గుర్తించారు. మొదట 37వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిపై వేటు వేయాలని ఆయన నిర్ణయం తీసుకున్న చివరి నిమిషంలో SIR కార్యక్రమం పూర్తయ్యే వరకు ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. SIR కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి సీనియర్లు ఐనా వేటు తప్పదని హెచ్చరికలు పంపారు.37వ డివిజన్లో SiR కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసేందుకు ప్రత్యేక పరిశీలకులను ఏర్పాటు చేశారు. రాజకీయ కార్యక్రమం కార్యక్రమంను వారు ఇకనుంచి ఎప్పటికప్పుడు పరిశీలన చేయనున్నారు. ఈ డివిజన్లో 8700 ఓట్లు ఉన్నాయి. పది డివిజన్లకు సంబంధించి దీూాల పనితీరు అత్యంత పేలవంగా ఉంది. ఇకనుంచి ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో 37 వ డివిజన్ లో SIR కార్యక్రమాలను వేగవంతం చేయనున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన SIR సమీక్ష సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీ కార్యక్రమంలో కొన్ని ప్రాంతాలలో వెనక పడటం పట్ల అత్యంత అవేదన వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

కలువాయి హెచ్పీ పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదం

కలువాయి ప్రజాపాలన : కలువాయి హెచ్పీ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కలువాయి నుంచి నెల్లూరు వెళున్న అర్టీసీ బస్సును వెల్డింగ్ షాప్ వద్ద నుంచి రోడ్డుపైకి వచ్చిన స్కూటీ ఢీకొంది. బస్సు డ్రైవర్ అప్రమత్తంగా బస్సును పక్కకు మళ్లించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో స్కూటీపై ఉన్న వ్యక్తికి చెవి తెగిపోవడంతో పాటు కంటి పైభాగంలో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది హాస్పిటల్కు తరలించారు.

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి పెట్టండి..

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమన్వయను పరిష్కరించండి...

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ

ఎన్ టి ఆర్ జిల్లా ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్-పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీపైనా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 147 అర్జీలు అందగా.. వీటిలో రెవెన్యూ 37, పోలీస్ 25, ఎంపీయూడి 16, ఏపీ ఎస్ డబ్ల్యూఆర్టీఈఎస్ 12, పంచాయతీరాజ్ 11, ఇంకా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 46 అర్జీలను స్వీకరించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం: కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

వత్సవాయి, జూన్ 29: ప్రజాపాలన ప్రతినిది : భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్టీఆర్ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎన్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సోమవారం వత్సవాయి మండలంలోని కన్నెవీడు గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ కార్యక్రమాలను ఎలా నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 16,45,597 ఎన్యూమరేషన్ ఫారాలు (96.04 శాతం) పంపిణీ చేసినట్లు, అలాగే 3,10,995 ఫారాల (18.15 శాతం) డిజిటైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా బీఎల్ఓలు, బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ల సేవల కోసం భారత ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిన 1950 టోల్ఫ్రీ హెల్ప్లైన్స్ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరు నమోదు, ఓటర్ల జాబితాకు సంబంధించిన సందేహాలు, ఫిర్యాదుల పరిష్కారానికి ఈ హెల్ప్లైన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట నందిగామ అర్డీవో జి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

అన్నదాతలకు ఏరువాక పున్నమి శుభాకాంక్షలు

చింతలపూడి శాసనసభ్యులు.

చింతలపూడి,ప్రజాపాలన : నియోజకవర్గంలో భూమాతను, పశుసంపదను ఆరాధిస్తూ ప్రకృతితో మనిషికున్న అనుబంధాన్ని చాటి చెప్పే వ్యవసాయ పండుగ ఏరువాక పున్నమి. ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు రైతులంతా ఆనందోత్సాహాల మధ్య నేల తల్లికి ప్రణమిల్లి కొత్త సాగుకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా యావత్ రైతాంగానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల లోగిళ్లు పంటలు, సిరిసంపదలతో తులతూగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని అన్నారు.రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే తొలి విడత పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగం పట్ల మా కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుకున్నాం. త్వరలో ప్రారంభం కానున్న విబి జీ- రాం జీ పనుల్లోనూ రైతుకి మేలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

నిర్దేశిత కార్యచరణ ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలి

మంచిర్యాల, జూన్ 29, ప్రజాపాలన : భారత ఎన్నికల సంఘం నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నిర్దేశిత కార్యచరణ ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, వివరాల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన తర్వాత సేకరించాలని, ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై 1వ తేదీ నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదై ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, మహిళల వివాహానంతర ఇంటిపేరు మార్పులు వంటి వ్యత్యాసాలను పరిశీలించి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉండాలని, రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు బీ.ఎల్.ఓ. యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎం.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎం.సి.సి. క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని, గిరిజన, సరిహద్దు ప్రాంతాలలో స్థానిక భాష తెలిసిన హెల్పింగ్ హ్యాండ్స్‌ను నియమించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ పూర్తి అయిన స్టిక్కర్‌ను ప్రతి ఇంటికి అతికించాలని, ఫారాల పూరణ, సమర్పణపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రతి ఈ.ఆర్.ఓ., ఎ.ఈ.ఆర్.ఓ. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించి, ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు నిర్ధారించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విధుల సమయంలో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బూత్ స్థాయి అధికారులకు సంబంధిత ఈ.ఆర్.ఓ.లు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 3 శాసనసభ నియోకవర్గాలకు సంబంధించి బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఎన్యూమరేషన్ ఫారాలు, బీ.ఎల్.ఓ. కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తి చేయబడి, ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్

నెల్లూరు, జూన్ 29 ప్రజాపాలన : ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్ తో కలిసి డిఆర్ఓ. అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ. విజయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు అయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.